కాసానితోనే బీసీలకు సముచిత న్యాయం

బీసీలపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలను నమ్మేది లేదు

జ్ఞానేశ్వర్‌కే తమ మద్దతు అంటున్న బీసీ నేతలు

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే బీసీలు అధోగతిపాలవ్వడం ఖాయమని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మారడం తప్పితే.. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు తమ అహంకారపూరిత మాటలతో బీసీల ఐక్యతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీల ఐక్యతకు కృషి చేస్తున్న బీసీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలిచి గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు.

- రంగారెడ్డి, మే 11 (నమస్తే తెలంగాణ)

కాసాని గెలిస్తేనే బీసీలకు న్యాయం

పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో గెలిచిన ఇద్దరు ఎంపీలు బీసీలను అస్సలు పట్టించుకోలేదు. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించి కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసి, అనేక పథకాలు అమలు చేశారు.

– ఈదుల సుధాకర్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, షాబాద్

ముదిరాజ్ బిడ్డను గెలిపించుకుందాం

ఎంపీ ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటుపడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుందాం. ఉమ్మడి రాష్ట్రంలోని 96 కులాలను ఏకం చేసి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా రంగారెడ్డి జిల్లాలో ఆయనకు మంచి పట్టుంది.

– భూపతి రాజేందర్‌ముదిరాజ్, ముద్దెంగూడ(షాబాద్)

కాసానిని గెలిపించుకుంటాం

బీసీలపై నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిగా బరిలో దించారు. బీసీలమంతా ఏకమై కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపిస్తాం. ప్రతి బీసీ బిడ్డ ఆలోచించి ఓటు వేసి, కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతాం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు.

– రవీందర్‌సింగ్ తన్వర్, బషీరాబాద్

జ్ఞానేశ్వర్ గెలుపు.. కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో.. కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కావాలి. బీసీలను చిన్నచూపు చూసే కాంగ్రెస్, బీజేపీలను ఓడించే సరైన సమయం వచ్చిందని బీసీ బిడ్డలు ముక్తకంఠంతో చెబుతున్నాయి. బలహీనవర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పార్టీ ఒక్క బీఆర్ఎస్సేనని.. ప్రతి బీసీ బిడ్డ గుర్తుంచుకోవాలి.

– తాహెర్, బీఆర్ఎస్ మైనార్టీ యువజన నాయకుడు

జ్ఞానేశ్వర్‌ను గెలుపించుకుంటాం

చేవెళ్ల లోక్‌సభ బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో అగ్ర వర్గాల నాయకులను నమ్మి మోసపోయాం. మన బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓట్లు కాసే చెట్లుగా మార్చుకున్నారు తప్ప బీసీలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు.

– నర్సింహులు, మున్నూరుసోమారం, ధారూరు మండలం

బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలు ఏకమై అఖండ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. అన్ని రాజకీయ పార్టీల బీసీ నేతలు ఈసారి కాసానిని గెలిపించుకునేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం.

– వీరన్న, మోమిన్‌కలాన్, ధారూరు మండలం

ఓటుతో సత్తా చాటుదాం

చేవెళ్ల బీఆర్ఎస్ బీసీ అభ్యర్థి కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకునే విషయంలో వెనుకబడిన వర్గాలన్నీ పార్టీలకతీతంగా కలిసి రావాలి. ఓటు ద్వారా బీసీల బలం ఏమిటో హేళనగా మాట్లాడే పార్టీలకు నిరూపిద్దాం. ఏండ్ల తరబడి ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలకు ఉపయోగపడుతున్నాం. ఈ ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నది.

– మల్లేశ్ గౌడ్

కాసానికి ముదిరాజ్‌లు ఓట్లు వేయండి

ముదిరాజ్ బంధువులు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓట్లు వేసి గెలిపించుకుందాం. బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ ఉద్యమ నేతకు బాసటగా నిలబడుదాం. బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం. పార్లమెంట్‌లో బడుగుల గళం వినిపించాలంటే కాసానికి ఓట్లు వేసి గెలిపించుకుందాం.

– దండు గణేశ్ ముదిరాజ్ (ముదిరాజ్ సంఘం బాలాపూర్ మండల నాయకుడు)

బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం

చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం. ప్రతి బీసీ ఇంటి గడపను తడుదాం. కాసానికి ఓట్లు వేయిద్దాం. కంకణబద్ధులమై పనిచేద్దాం. కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. వారికి బుద్ధి చెప్పాలంటే కాసానిని గెలిపించుకోవడం ముఖ్యం. అందరం ఒక్కటి అవుదాం. చేవెళ్ల నుంచి బీసీ రాజ్యాధికార బావుటా ఎగురవేద్దాం.

– సాయి ప్రణయ్ (ముదిరాజ్ సంఘం యువజన నాయకుడు)

బీసీల బలమేంటో చూపిస్తాం

బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల ఐక్యతతో చేవెళ్లలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు మా వంతు కృషి చేస్తాం. ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. పార్టీలు కులాలకతీతంగా ఉండాలే తప్ప కులాలను కించపరిచేలా మాట్లాడటం, చేయడం సరికాదు.

– దొంతి శ్రవణ్ కుమార్, గంగారం

కలిసి పనిచేస్తే సాధించలేనిదంటూ ఉండదు

చట్ట సభలో బీసీల వాటా కోసమై బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపులో సబ్బండ బీసీ వర్గాలు పాలు పంచుకోవాలి. బీసీలంతా ఐక్యతతో పోరాడి కాంగ్రెస్ లాంటి పార్టీలకు మన బలమేంటో చూపిద్దాం. కాసాని గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం. మన వర్గానికి చెందిన నాయకుడిని గెలిపించుకుంటే మనలాంటి వారికి సరైన న్యాయం జరుగుతుంది.

– సతీష్ కుమార్, మియాపూర్

జ్ఞానేశ్వర్ గెలుపు బీసీల ఐక్యతకు మలుపు

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలందరూ కృషి చేయాలి. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బీసీ నాయకుడైన కాసాని ఎంపీగా బరిలో ఉండేలా అవకాశం కల్పించారు. ప్రస్తుత తరుణంలో బీసీలందరూ ఏకమై కారు గుర్తుకు ఓటు వేయాలి. దీంతో బీసీల ఐక్యతకు మరో మలుపు అవుతుంది. బీసీలు రాబోయే రోజుల్లో మరింత రాజకీయ చైతన్యవంతులుగా తయారవుతారు.

– రాములు, ఎన్కేపల్లి, పూడూరు మండలం

బీసీల ఐక్యతను చాటుదాం

బీసీల ఐక్యత అంటే ఎలా ఉంటుందో ఈ ఎన్నికల్లో చూపిద్దాం. చేవెళ్ల బీఆర్ఎస్ అభర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలి. బడుగు, బలహీన వర్గాల నాయకుడు, ఉద్యమ నేత కాసానికి మద్దతు తెలపాలి. ఇదివరకు రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూసాయి. ఇప్పుడలా జరగనివ్వొద్దు. రాజ్యాధికారం దిశగా అడుగులు చేసే సమయం వచ్చింది.

– కాసిగారి యాదగిరి, మైలార్‌దేవ్‌పల్లి

కాసానిని గెలిపించుకుందాం

బీసీల సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలంతా కలిసికట్టుగా ఓటు వేసి గెలిపించాలి. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. అలాంటి నాయకుడు లోక్‌సభకు వెళితే పేద, బడుగు, బలహీన వర్గాలు మరింత అభివృద్ధి చెందుతారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లను వాడుకొని గెలుపొందారు.

– యాంజాల మహేశ్‌రాజ్, పద్మశాలీపురం

ఎన్నికలకు సర్వం సిద్ధం

- రిటర్నింగ్ అధికారి శశాంక
- చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో 2877 పోలింగ్ బూత్‌లు, 20వేల మంది సిబ్బంది

మొత్తం ఓటర్లు 29లక్షల 38వేల 373

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి శశాంక

బండ్లగూడ, మే 11: ఈనెల 13న జరిగే ఎంపీ ఎన్నికలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల వివరాలను వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 29లక్షల 38వేల 373 మంది ఓటర్లు ఉండగా 2877 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు మొత్తం 20వేల మంది సిబ్బందిని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మౌలిక వసతులు..

ఓటర్లకు ఇబ్బందులు రాకుండా పోలింగ్ స్టేషన్ల వద్ద వీల్‌చైర్లు, నీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమయ్యే పోలింగ్‌కు ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని మెడికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. సిబ్బందికి ఓఆర్ఎస్‌ను అందిచనున్నట్లు తెలిపారు.

ఐదుగురితో ప్రచారం చేయొచ్చు..

చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. అయితే ఆదివారం సాయంత్రం వరకు ఐదుగురు సభ్యులతో కలిసి తమ పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ శశాంక తెలిపారు. గుంపులు గుంపులుగా ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటరు ఎఫిక్ కార్డులు అందుబాటులో లేకుంటే ఎలక్షన్ కమిషన్ సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఎదైనా ఒక దానిని తీసుకొచ్చి ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పటిష్ట బందోబస్తు: డీసీపీ శ్రీనివాస్

సైబరాబాద్‌లో 498 ప్రాంతాల్లో 1424 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, 40 ప్రాంతాల్లో 177 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లున్నాయని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌తో పాటు రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు చెపారు. ఇప్పటి వరకు 1107మందిని బైండోవర్ చేసినట్లు వివరించారు. నోటిఫికేషన్ తర్వాత రూ.35కోట్ల 66 లక్షల విలువైన మద్యంతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారు కాకుండా ఇతరులుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తెలంగాణ గొంతు వినిపించాలంటే.. బీఆర్ఎస్ గెలవాలి

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, మే 11: లోక్‌సభలో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. శనివారం మధురానగర్, సిద్ధార్థనగర్, వెస్ట్ శ్రీనివాస్‌కాలనీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని వంచించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజా కంటక పాలనతో బీజేపీ ఇబ్బందులు పెడ్తుందని, తెలంగాణకు ఏ మాత్రం సహకరించని బీజేపీని ఓడించాలని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు. కాగా మాగంటి నాయకత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్, నాయకులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి

ప్రజా సమస్యలు తెలిసిన నేత కాసాని

- బడుగు బలహీన వర్గాలను గుర్తించిన ప్రభుత్వం బీఆర్ఎస్సే
- బండ్లగూడ ర్యాలీలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



బండ్లగూడలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ,మే 11: చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఓటర్లను కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు బస్తీల్లో బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంతారం నరేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు జరిగాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. ప్రజలందరూ మంచి పరిపాలన కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌కు రాజకీయంగా ఎంతో అనుభవం ఉందన్నారు. చేవెళ్ల నుంచి ఆయన్ను ఎంపీగా గెలిపించుకుంటే వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాందాస్, డాక్టర్ నవాబ్‌ముంతాజ్, మహేందర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

బీసీ నాయకుడిని గెలిపించాలి

- గెలుపే లక్ష్యంగా శ్రమించిన బీఆర్ఎస్
- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ముగిసిన ప్రచార పర్వం

శివరాంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

శంషాబాద్ రూరల్, మే 11: బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్ కోరారు. శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చిన్నగండు రాజేందర్, రాచమల్ల రమేశ్, భాస్కర్, జగ్గయ్య,పుధాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. దీంతో పాటు 25 వార్డులలో ఆయా వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శంషాబాద్ మండలంలో..

బీఆర్ఎస్ గెలుపుతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని శంషాబాద్ జడ్పీటీసీ తన్వి, మండలాధ్యక్షుడు కె.చంద్రారెడ్డి అన్నారు. శంకరాపూర్, కవ్వగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గతంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, వైస్ ఎంపీపీ నీలం నాయక్, మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

శివరాంపల్లిలో ప్రచారం..

బండ్లగూడ,: చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుడు పడమటి శ్రీధర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, జీవన్ దాస్, మోహన్‌రావు, రామకృష్ణ, రమేశ్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వప్నగౌడ్, వినోద్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం..

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మైలార్‌దేవ్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా శనివారం ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుమ్మడి కుమార్, రాఘుయాదవ్, రాముయాదవ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో జోరుగా ప్రచారం..

మణికొండ: నిరంతరం పేద, మధ్యతర గతి ప్రజల అభ్యున్నతికి పాడుపడే నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ అని ఆయనను లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ ఎంపీపీ తల్లారి మల్లేశ్, మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. జ్ఞానేశ్వర్‌నను గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బుద్దోల్ శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్‌రావు చౌహాన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దోల్ కావ్య, శైలజవినోద్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్‌రావు, సింగదాసరి ప్రకాశ్, గోరుకంటి విఠల్, గుట్టమీది నరేందర్, బాబు, బండమీది మల్లేశ్, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మైలార్‌దేవ్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్

మణికొండలో బీఆర్ఎస్ నాయకులు

ప్రచారంలో పాల్గొన్న మంచర్ల శ్రీనివాస్..

మణికొండ ప్రచారంలో పాల్గొన్న నేతలు

లౌకికవాదులనే గెలిపించాలి

ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు మహేశ్వర్‌రాజ్

ఖైరతాబాద్, మే 11: లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాస్వామ్య, లౌకికవాదులనే గెలిపించుకోవాలని ఆలిండియా కాన్ఫడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు కె.మహేశ్వర్‌రాజ్ పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మత తత్వ బీజేపీ ప్రజలను మభ్యపెట్టే హామీలతో, మత విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని అన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పీవీ రమణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్ అధ్యక్షుడు సనావుల్లాఖాన్, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public at large are hereby informed that my clients have agreed to purchase All that the House bearing Municipal No.8-3-11/C, PTI No.1060837928, GHMC CIRCLE-11, admeasuring 151.2 square yards equivalent to 126.40 square meters, situated at Mailardevpally, Ranga Reddy District, bounded by North: road, South: Neighbour's house, East. Portion of H.No.8-3-11. West: 10 feet lane, and paid substantial amount towards advance sale consideration to the Owner and Possessor SRI . CH. PRAVEEN KUMAR S/o. late CH. YADAGIRI, If any person/s having any right, title or objections, in the above said property shall approach the undersigned with all original documents within 10 days from the date of this notice failing which the said sale transaction will be completed and no claim or objections of any kind thereafter will be entertained in any manner.

Sd/- **T.VENKATESH**
Advocate
Off:5-3-856/17, Nandini Complex, M.J.Market, Hyderabad - 500195.
Cell: 9849084753, 8897260720

కారు గుర్తునే గెలిపించాలి

- వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

వెంకటేశ్వరకాలనీ ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, మే 11: లోక్‌సభ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రచారం చివరిరోజున బైక్ ర్యాలీతో పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ప్రచారంలో పాల్గొన్నారు. బంజారాహిల్స్ డివిజన్‌లో బీఆర్ఎస్ రాష్ట్రనేత కె.విప్లవ్‌కుమార్‌తో పాటు అన్ని బూత్‌లకు సంబంధించిన కార్యకర్తలు కారు గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా కార్యకర్తలు బైక్ ర్యాలీలు నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా బస్తీలు, కాలనీల్లో ర్యాలీలు నిర్వహించారు.

'లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి'

హిమాయత్‌నగర్, మే 11: మతోన్మాదాన్ని ప్రోత్సహించే బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడిం చాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే